
తాండూరు: ఓటు హక్కు వినియోగించుకున్న యువతి


తాండూరు : ఓటేసేందుకు క్యూలో ఉన్న ఓటర్లు


పరిగి: జడ్పీహెచ్ఎస్ నెం.2లో బారులు తీరిన ఓటర్లు


బొంరాస్‌పేట: మెట్లకుంటలో ఓటు హక్కు వినియోగించుకున్న గిరిజన మహిళలు

# ప్రశాంతంగా పోలింగ్

- పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్లు
- ఓటు హక్కు వినియోగించుకున్న ప్రజాప్రతినిధులు, అధికారులు
- ఈవీఎంలను తరలించిన ఎన్నికల సిబ్బంది


దోమ: ఓటు వేసేందుకు వెళుతున్న దివ్యాంగుడు


కులకచర్ల: ముజాహిద్‌పూర్‌లో..

పరిగి, మే 13: పరిగి నియోజకవర్గంలో సోమవారం పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. ఉదయం పోలింగ్ మందకొడిగా కొనసాగగా ఆ తర్వాత వేగం పుంజుకున్నది. సోమవారం ఉదయం 7 గంట లకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 6 గంటల వరకు కొన సాగింది. పరిగి నియోజకవర్గంలోని 305 పోలింగ్ కేంద్రాల్లో 305 మంది పోలింగ్ ఆఫీసర్లు, 305 మంది ఏపీవోలు, 610 మంది ఓపీవోలు పోలింగ్ విధులు నిర్వహించారు. మొత్తం 125 పోలింగ్ కేంద్రాల్లో లోకేషన్ కెమెరాలు, 60 కేంద్రాలలో బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. 65 మంది మైక్రో అబ్జర్వర్లు పోలింగ్‌ను పర్యవేక్షిం చారు. పరిగి నియోజకవర్గంలో ఉదయం 9 గంటల వరకు 10.9శాతం, ఉదయం 11 గంటల వరకు 25.61 మధ్యాహ్నం ఒంటి గంట వరకు 43.57 మధ్యాహ్నం 3 గంటల వరకు 56.36 సాయంత్రం 6 గంటల వరకు 65.98 శాతం పోలింగ్ నమోదైంది. పోలింగ్‌ను వికారాబాద్ ఆర్డీవో, ఏఆర్వో వాసుచంద్ర పర్యవేక్షిం చారు. పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఆర్డీవో పోలింగ్‌ను స్వయంగా పర్యవేక్షించారు. పోలింగ్ అనంతరం 27 రూట్‌లలో ఏర్పాటుచేసిన బస్సుల ద్వారా పోలింగ్ సిబ్బంది, ఈవీ ఎంలను పరిగిలోని మిని స్టేడియంలో ఏర్పాటు చేసిన రిసీవింగ్ సెంటర్‌కు తరలించారు. ప్రతి పోలింగ్ స్టేషన్ దగ్గర పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

### ఓటుహక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే

పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి-ప్రతిమారెడ్డి దంపతులు సోమవారం పరిగిలోని బాలికల ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రం లో తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. అనంతరం మాజీ ఎమ్మె ల్యే మహేశ్‌రెడ్డి నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో పర్యటించి పోలింగ్ సరళిని పరిశీలించారు. పరిగిలోని బాలికల ఉన్నత పాఠశాలలో మాజీ డిప్యూటీ స్పీకర్ కొప్పుల హరీశ్వర్‌రెడ్డి సతీమణి గిరిజాదేవి, కుమారుడు అనిల్‌రెడ్డి, కోడలు శ్రీదీప్తి, కుమార్తె అర్చన, జడ్పీహెచ్ఎస్ నెం.2లో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, రంగాపూర్‌లో ఎంపీపీ కరణం అరవిందరావులు తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు.

**తాండూరు:** తాండూరు నియోజకవర్గంలో సోమవారం పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. తాండూరు అసెంబ్లీలోని 277 పోలింగ్ కేంద్రాల్లో 67.30 శాతం పోలింగ్ నమోదైనట్లు తాండూరు అసెంబ్లీ ఎన్నికల అధికారి శ్రీనివాస్‌రావు తెలిపారు. ఎన్నికల సంఘం సూచనల మేరకు సంబంధిత శాఖ అధికారులు పోలింగ్ బూత్‌ల వద్ద ఓటర్లకు సౌకర్యాలన్నీ కల్పించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రత్యేక పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.

### ఓటు వేసిన ప్రముఖులు

తాండూరు ప్రభుత్వ నంబర్-1 పాఠశాలలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, జూనియర్ కళాశాలలో ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, యాలాల మండలం దౌలాపూర్‌లో జిల్లా పరిషత్ చైర్ పర్సన్, మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీతారెడ్డి, బషీరాబాద్ మండలం ఇందర్‌చెడ్‌లో మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, తాండూరు పట్టణంలోని శంషార్‌గల్లి ప్రభుత్వ పాఠ శాలలో రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్‌పటేల్, మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న విజయవిద్యాలయ పాఠశాలలో ఓటు హక్కును విని యోగించుకున్నారు. నియోజకవర్గంలోని ఎంపీపీలు, జడ్పీటీసీలు తమ మండల పరిధిలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.

**కొడంగల్:** నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. మొత్తం 282 పోలింగ్ కేంద్రాల్లో ఎటువంటి ఘటనలు తలెత్తలేదు. నియోజకవర్గంలోని కోస్గి మండల పరిధి మీర్జాపూర్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి కుటుంబ సమేతంగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళా శాలలోని పోలింగ్ కేంద్రంలో భారత సైనిక విభాగంలో శ్రీనగర్‌లో ఆర్మీ కర్నల్ విధులు నిర్వహిస్తున్న రవికుమార్, తల్లిదండ్రులు శీలాదేవి, అశోక్‌కుమార్ కులకర్ణిలతో కలిసి ఓటు వేశారు. సెలవుల్లో స్వగ్రామానికి వచ్చిన ఆయన మొదటి సారిగా ప్రత్యక్షంగా ఓటు వేసినట్లు తెలిపారు. గత ఎన్నికల్లో విధుల్లో ఉన్న కారణంగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేశానని, ప్రత్యక్షంగా సొంత గడ్డపై పోలింగ్‌లో పాల్గొని ఓటు వేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో రెండు చోట్ల మాడల్ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఓటర్ల ద్వారా పోలింగ్ ప్రక్రియను ప్రారంభించారు. పర్సాపూర్ గ్రామంలోని పోలింగ్ కేంద్రం లో బీజేపీ అభ్యర్థి డీకే అరుణ సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలిం చారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభంతో ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేసేందుకు బారులు తీరారు. మొత్తంగా 71.5శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.


నవాబుపేట: యెల్లకొండ గ్రామంలో..

**మర్పల్లి:** ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.. సోమవారం మండల కేంద్రంలోని 23వ పోలింగ్ బూత్‌లో మండల నాయకులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

**బొంరాస్‌పేట:** లోక్‌సభ ఎన్నికల పోలింగ్ బొంరాస్‌పేట, దుద్యాల మండలాల్లో ప్రశాంతంగా జరిగింది. బొంరాస్‌పేట మండలంలో 39, దుద్యాల మండలంలో 30 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం మందకొడిగా ప్రారంభ మైన పోలింగ్ రానురాను పుంజు కుంది. తండాల నుంచి ఓటర్లు ట్రాక్టర్లలో పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరు గకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

**నవాబుపేట:** చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, జడ్పీటీసీ జయమ్మ, ఎంపీపీ భవానీ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, పులు మామిడి గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ యాదవరెడ్డి, వివిధ పార్టీల ముఖ్య నేతలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**దోమ:** మండల కేంద్రంతో పాటు 36 గ్రామ పంచాయతీలలోని 45 పోలింగ్ బూత్‌లలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండల వ్యాప్తంగా 64 శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తన స్వగ్రామం శివారెడ్డిపల్లి లో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల కేంద్రంలో ఎన్నికల తీరును పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య ముదిరాజ్, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, అధ్యక్షుడు గోపాల్‌గౌడ్, నారా యణ, శ్రీనివాస్, సాయిలు, మైను, నరేశ్, హర్షద్ పాల్గొన్నారు.

**ధారూరు:** అల్లీపూర్ గ్రామ పోలింగ్‌స్టేషన్ నం 210 లో ఈవీఎం సాయం త్రం అరగంట సేపు మొరాయించింది. అధికారు లు వేరే ఈవీఎంను మార్చడంతో ప్రశాంతంగా ముగిసింది.


పరిగి: ఓటు వేసి వస్తున్న వృద్ధురాలు


బొంరాస్‌పేట: తుంకిమెట్లలో చంటిపాపతో వచ్చి ఓటేసిన మహిళ


పరిగి: బాలికల ఉన్నత పాఠశాలలో ఓటుహక్కు వినియోగించుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ హరీశ్వర్‌రెడ్డి సతీమణి గిరిజాదేవి, కుమారుడు అనిల్‌రెడ్డి, కోడలు శ్రీదీప్తి


పరిగి: పోలింగ్‌ను పర్యవేక్షిస్తున్న వికారాబాద్ ఆర్డీవో వాసుచంద్ర


కొడంగల్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేసిన ఆర్మీ కర్నల్ రవికుమార్


వికారాబాద్: ఓటు హక్కు వినియోగించుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులా రమేశ్‌కుమార్



ధారూరు: చింతకుంట ఆదర్శ పోలింగ్‌కేంద్రంలో..


కొడంగల్: మోడల్ పోలింగ్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఓటరు


తాండూరు: ప్రభుత్వ పాఠశాలలో ఓటు వినియోగించుకున్న రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్‌పటేల్


వికారాబాద్: పోలింగ్ బూత్ వద్ద ఏజెంట్లతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆనంద్


దోమ: ఓటింగ్ పరిస్థితిని తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి


పరిగి: ఈవీఎంలను స్ట్రాంగ్‌రూంలకు తరలిస్తున్న అధికారులు

## విలేకరికి పలువురి నివాళి

బొంరాస్‌పేట, మే 13 : ఆదివారం గుండె పోటుతో హఠాన్మరణం పొందిన బొంరాస్ పేట మండల ఈనాడు విలేకరి వెంకటయ్యకు సోమవారం పలువురు ఘనంగా నివాళి అర్పించారు. కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి, సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు ఉప్పరి శేఖర్, జిల్లా సగర సంఘం అధ్యక్షుడు రవి, కొడంగల్ నియోజకవర్గ పాత్రికేయు లు ఘనంగా నివాళులు అర్పించారు. వెంక టయ్య కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదు కుంటామని సగర సంఘం నాయకులు తెలిపారు. వెంకటయ్య మృతిపట్ల పలువురు సంతాపం ప్రకటించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
RECRUITMENT
★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


యాచారం: యాచారంలో ఓటు హక్కు వినియోగించుకున్న ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు బాషా


ఇబ్రహీంపట్నంరూరల్: తులేకలాన్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న గ్రంథాలయసంస్థ మాజీ చైర్మన్ రమణారెడ్డి


తాండూరు: ఓటు హక్కు వినియోగించుకున్న మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి సునీతారెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి


ఇబ్రహీంపట్నం: ఓటు హక్కు వినియోగించుకున్న విద్యార్థిసంఘం రాష్ట్ర నాయకుడు, మైలారం విజయ్‌కుమార్


అబ్దుల్లాపూర్‌మెట్: ఓటు హక్కు వినియోగించుకున్న అబ్దుల్లాపూర్‌మెట్ ఎంపీపీ


పోలింగ్ కేంద్రాల నుంచి ఈవీఎంలను చేవెళ్లలోని కౌంటింగ్ సెంటర్‌కు తీసుకొచ్చిన ఎన్నికల సిబ్బంది